పత్రికాప్రకటన　　　　　　　　　　　　　　　　　　కాకినాడ, జూలై 18, 2018.

పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో వివిధ శాఖల ద్వారా మంజూరైన అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నిటినీ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అధికారులను ఆదేశించారు. బుధవారంనాడు స్థానిక కలక్టరేట్‌లో జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా, వివిధ శాఖల జిల్లా అధికారులతో పెద్దాపురం నియోజకవర్గంలో పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణ, ఎన్ఆర్ఇజిఎస్, రెవెన్యూ,ఆర్ అండ్ బి, ఎస్‌సి,బిసి, మైనారిటీ సంక్షేమ, విద్య, వైద్యఆరోగ్య ట్రాన్స్‌కో తదితర శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాల పనుల ప్రగతిని మంత్రి చినరాజప్ప సమీక్ష చేశారు. ఈ సమీక్షలో భాగంగా వివిధ శాఖల వారీగా ఆయా శాఖల అధికారులు చేపడుతున్న కార్యక్రమాలు, పనుల ప్రగతిని కలక్టర్ కార్తికేయ మిశ్రా మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి రాజప్ప మాట్లాడుతూజిల్లాసలోని ఎస్‌సి,బిసిలు,మైనారిటీలు, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి గృహ నిర్మాణం, ఇళ్ళ స్థలాలు, పింఛన్లు, ఇతర మౌళిక సదుపాయాలు ప్రజలకు అందించాలని అలాగే మంజూరైన పనులన్నిటినీ వేగవంతం చేసి లబ్దిదారులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పెద్దాపురం నియోజకవర్గంలో 267 సిసి రోడ్లు మంజూరుకాగా,ఇప్పటి వరకు 138 పనులు ప్రగతిలో ఉన్నాయని, వాటిలో రెండు పనులు మాత్రమేపూర్తయ్యాయని, ఇంత వరకు పనులు మొదలు పెట్టని వాటన్నిటినీ వెంటనే పనులు చేపట్టి గ్రామాలలో రహదారులు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. మంజూరైన గ్రామ పంచాయతీ భవనాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, పాఠశాలలకు ప్రహరీ గోడలు, సోలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్లు, పాఠశాలల్లో ప్లే ఫీల్డ్స్, బరియల్ గ్రౌండ్స్, వీలేజ్ పార్కుల పనులన్నిటినీ పూర్తి చేయాలని ఆదేశించారు. నీరు చెట్టు పథకం ద్వారా మంజూరైన పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా పథకం ద్వారా కట్టమూరులో 5 కోట్లతో నిర్మిస్తున్న రక్షిత మంచినీటి పథకాన్ని ఆగస్టు 15 లోగా పూర్తి చేయాలని, ఈ పథకానికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ట్రాన్స్‌కో ఎస్ఇని ఆదేశించారు. కాపవరంలో 1.50 కోట్లతో నిర్మిస్తున్న సమ్మర్ స్టోరేజి ట్యాంక్ నిర్మాణ పనలను త్వరలో పూర్తి చేయాలన్నారు. విద్యుత్ శాఖ సమీక్షలో భాగంగా పెద్దాపురం మండలం ఆనూరు, పెద్దాపురం మహారాణి కాలేజి వద్ద నిర్మిస్తున్న సబ్‌స్టేషన్‌లను పూర్తి చేసి, త్వరలో ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఎస్ఇని ఆదేశించారు. సామర్లకోట మండలం నవర గ్రామంలో 1.50 కోట్లతో సబ్ స్టేషన్ నిర్మించడానికి ప్రతిపాదనలు మంజూరుకు పంపాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ సమీక్షలో భాగంగా పెద్దాపురం నియోజకవర్గంలో 80 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు పనులు చేపట్టడం జరుగుచున్నదని తెలపారు. పెద్దాపురం పట్టణ పరిధిలో కోర్‌నెట్ పథకం ద్వారా 30 కోట్ల తో నిర్మిస్తున్న రోడ్లను డిశంబర్ నాటికి పూర్తి చేయాలని, అలాగే 20 కోట్ల తో చంద్రంపాలెం- పేరంటాళ్ళమ్మ టెంపుల్ వరకు జరుగుతున్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణ సంస్థ సమీక్షలో భాగంగా నియోజకర్గంలో 6369 గృహాలు వివిధ పథకాల ద్వారా మంజూరు చేయడం జరిగిందని, వాటిలో 4931 గృహాల నిర్మాణం గ్రౌండ్ చేయడం జరిగిందని, వాటిలో 2661 గృహాలు పూర్తి కాబడ్డాయని, ఇంత వరకు పనులు ప్రారంభించని గృహాల నిర్మాణం చేపట్టి ఆగస్టు 15వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. సామర్లకోటలో ఎన్‌టిఆర్ రూరల్ హౌసింగ్ పథకం ద్వారా పెండింగ్‌లో ఉన్న 78 ఇళ్లు నిర్మాణం ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. అక్టోబరు 2వ తేదీ నాటికి ఎన్‌టిఆర్ రూరల్ హౌసింగ్, ఇతర పథకాల ద్వారా మంజూరైన గృహాలన్నిటినీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్‌సి, బిసి, మైనారిటీల సంక్షేమానికి 2017-18 సంవత్సరానికి మంజూరైన 452 మంది లబ్దిదారులకు 3 కోట్ల, 83 లక్షల సబ్సిడీ సొమ్ము మంజూరు చేయడం జరిగిందని వారికి బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా నియోజకవర్గంలో 400 రోడ్లు, ఇతర పనులకు 7363 లక్షల విలువగల పనులు మంజూరు చేయడం జరిగిందని, వాటిలో ఇంత వరకు 145 పనులు మాత్రమే పూర్తి కాబడ్డాయని ప్రగతిలో ఉన్న పనులను, మిగిలిన పనులన్నిటినీ మొదలు పెట్టి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా మంజూరైన పనులన్నిటినీ వేగవంతం చేసి, త్వరలో పూర్తి చేయాలని అధికార్లులను ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, డ్వామా పిడి జి.రాజకుమారి, హౌసింగ్ పిడి వీరేశ్వరప్రసాద్,ఆర్ అండ్ బి ఎస్ఇ విజయ్ కుమార్, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి డేవిడ్‌రాజు, పంచాయతీరాజ్ ఎస్ఇ ఎం.నాగరాజు, ట్రాన్స్‌కో ఎస్ఇ సిహెచ్.సత్యన్నారాయణ రెడ్డి, డిఇఓ అబ్రహం, ఆర్‌డబ్ల్యూఎస్, ఇంక ఇతర శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )